తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి
ఆదివారం 14 జూన్ 2026
పేజీలు : 8



Follow :

## ప్రభుత్వ బడి : భవిష్యత్ తరాల ప్రగతికి

# అసలైన పునాది!

- ఇంజనీర్లు డాక్టర్లు, కలెక్టర్లు ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే..
- ప్రభుత్వ బడి అమ్మ ఒడి ఒక్కటే..
- భవిష్యత్ తరాన్ని తయారుచేసే కర్మాగారంగా ప్రభుత్వ బడిని మార్చాలి..
- ఇక్కడ చదివిన ప్రతి ఉద్యోగికి జీవనాధారమే ప్రభుత్వ పాఠశాల

**మణుగూరు, జూన్ 13 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాల కేవలం అక్షరాలు నేర్పే చోటు కాదు, అది నవ సమాజాన్ని నిర్మించే ఒక పవిత్ర దేవాలయం. నేడు దేశాన్ని నడిపిస్తున్న ఎందరో ఇంజనీర్లు, డాక్టర్లు, కలెక్టర్లు, శాస్త్రవేత్తలు మరియు ఉపాధ్యాయులు ప్రభుత్వ బడులలో చదువుకున్నవారే. భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దే కర్మాగారంగా ప్రభుత్వ బడిని మార్చాల్సిన బాధ్యత నేడు మనందరిపై ఉంది.

**ముందుగా మనలోనే మార్పు రావాలి**

పిల్లలకు విజ్ఞానాన్ని అందిస్తూ, వారిని రేపటి ఉత్తమ పౌరులుగా మార్చే గొప్ప అవకాశం ఉపాధ్యాయులకు దక్కింది. సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తులను తయారుచేయడమే మన ప్రథమ కర్తవ్యం. ఎందరో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తాము ప్రభుత్వ బడుల్లో చదివి ఉన్నత స్థానాలకు వచ్చినవారే. కానీ, నేడు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపడానికి వెనుకాడుతున్నారు. 'బడి బాట'లో భాగంగా నిరక్షరాస్యులైన తల్లిదండ్రులను తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించమని అడిగే ముందు, "మరి మీ పిల్లలు ఎక్కడ చదువుతున్నారు?" అని వారు ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేని పరిస్థితి ఉంది. కాబట్టి, సమాజంలో మార్పు రావాలంటే మొదట ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులలోనే మార్పు రావాలి.

**ఉపాధ్యాయుడు: గూటిలోని తల్లి పక్షి వంటివాడు**

మనం చేసే వృత్తిని దైవంగా భావించాలి. రెక్కలు రాని చిన్నారి పక్షికి గూటిలో తల్లి రక్షణ కల్పించినట్లే, బడిలో పిల్లలకు రక్షణ మరియు ఆత్మీయత అందించే తల్లి పక్షుల్లా ఉపాధ్యాయులు మారాలి. పాఠ్యపుస్తకాలలోని అక్షరాలు, పదాలు, వాక్యాలు నేర్పడం మాత్రమే చదువు కాదు; అది కేవలం ఒక భాగం మాత్రమే. సమాజాన్ని ఎలా చదవాలో, సమాజంలో నిజాయితీగా ఎలా బతకాలో నేర్పాలి. చెప్పింది, చూసింది నమ్మడం కాదు... నిరూపితమైన దాన్ని, ఆచరణలో నిగ్గుతేలిన దాన్నే నమ్మాలనే హేతుబద్ధమైన జ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలి. నిరంతర శ్రమ, పట్టుదలతో గమ్యాన్ని చేరవచ్చనే సత్యాన్ని బోధించాలి. వేమన పద్యాలు, సుమతి శతకాలతో పాటు అంబేద్కర్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రొఫెసర్ జయశంకర్, సర్వేపల్లి రాధాకృష్ణన్, ఏపీజే అబ్దుల్ కలాం వంటి మహానుభావుల జీవిత చరిత్రలను పిల్లలకు స్ఫూర్తిగా చెప్పాలి. ఎందుకంటే వారంతా ప్రభుత్వ పాఠశాలల నుండి వచ్చినవారే!

**మానవత్వమే పరమార్థం**

కాలం విలువ, వస్తువు మిగతా 2లో









**జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను అందజేసిన జిల్లా కలెక్టర్ దివాకర**

**ఖమ్మం కార్పొరేషన్ జూన్ 13 జనంసాక్షి** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడటమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లో జర్నలిస్టులకు మంజూరై ప్రింట్ అయిన అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అందజేశారు. అంతకుముందు మీడియా ప్రతినిధులతో ప్రత్యేక ఇంటరాక్షన్ నిర్వహించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) మిగతా 4లో



**డబుల్ బెడ్ రూమ్ పెండింగ్ పనులను**

## వెంటనే పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

యాదాద్రి, కరస్పాండెంట్ జూన్ 13 జనం సాక్షి: సింగన్నగూడెం డబుల్ బెడ్ రూమ్ పెండింగ్ పనులను మిగతా 4లో




## నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లిన ఓఎస్ఎఫ్ అకౌంటెంట్ నియామకాలు?

## జిల్లా అధికారి ఏకపక్ష నిర్ణయాలు?

- కొత్త పోస్టులు ఉన్నా... ఎమ్మెస్ అకౌంటెంట్లకే బాధ్యతలు
- నల్లగొండ జిల్లాలో అవకాశాలు కోల్పోయిన నిరుద్యోగ యువత?
- విచారణ జరిపి న్యాయం చేయాలని ప్రజల డిమాండ్

**మర్రిగూడ, జూన్ 13 (జనంసాక్షి):** గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత కోసం తెలంగాణ సెర్ప్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వన్ స్టాప్ ఫెసిలిటీ (ఓఎస్ఎఫ్) కేంద్రాల అకౌంటెంట్ నియామకాల వ్యవహారం నల్లగొండ జిల్లాలో వివాదాస్పదంగా మారింది. కొత్త ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన చోట ఇప్పటికే మిగతా 4లో

## ఎమ్మెల్యే ను కలిసిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు లవ కుమార్



**భూదాన్ పోచంపల్లి, జూన్ 13 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా భారత లవ కుమార్‌ను మరోసారి నియమించిన సందర్భంగా శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు నాయకత్వంలో ఎమ్మెల్యేను కలిసిన పార్టీ నాయకులు పట్టణంలోని పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా భారత లవ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మరోసారి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా సమన్వయంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాఘవ రెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, దారెడ్డి వేణుగోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేశం, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, జూలూరు సర్పంచ్ కాసుల అంజయ్య, మున్సిపల్ కౌన్సిలర్ సూరపల్లి రాధిక రమేష్, రావుల జంగయ్య, దేవరాయ కుమార్, జినుకల స్వరూప యాదగిరి, సయ్యద్ అజాజ్, తాటి నరసింహ, కొంగర వెంకటేశం, జినుకల జయసూర్య, గంజి నరేందర్, వేణు గౌడ్, రాజు, పోచయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాత బావిని పునరుద్ధరించండి - వై విక్రమ్

**ఖమ్మం, ఖమ్మం కార్పొరేషన్, జూన్ 13 (జనంసాక్షి):** ఒకప్పుడు ఖమ్మం నగరంలోని పాత ఎన్ఎస్పి క్వార్టర్స్ లోని వేయి కుటుంబాలకు సమృద్ధిగా త్రాగు నీరు సౌకర్యం అందించిన బావిని వెంటనే పునరుద్ధరణ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని పార్టీ కి డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. శనివారం నూతన బస్టాండ్ వెనుక గల పాత బావి ను సిపిఎం పార్టీ నాయకులు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ దాదాపు 50 సంవత్సరాల పాటు పాత ఔఖ క్వార్టర్స్ లో నివాసం ఉంటున్న వేలాది కుటుంబాలకు ఈ బావి ద్వారా త్రాగు నీరు సౌకర్యం కల్పించారు అని తెలిపారు. వేసవికాలం లో కూడా ఈ బావి లో నీళ్లు సమృద్ధిగా వుండటం ఫలితంగా వేసవి కాలం ఆనాడు నీటి ఎద్దడి రాకుండా ఈ బావి ప్రజలను ఆదుకుంటుంది అని తెలిపారు తెలిపారు. క్వార్టర్స్ ను పూర్తిగా తొలగించడంతో అధికారులు నిర్లక్ష్యం ఫలితంగా ఈ బావి పూర్తిగా శిధిలావస్థలో వుంది అని తెలిపారు. బావి పక్కనే ఉన్న రూమ్ కూడ అసాంఘిక శక్తులకు అడ్డగా మారింది అని ఆరోపించారు. కార్పొరేషన్



అధికారులు వెంటనే స్పందించి బావి పునరుద్ధరణ కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బావి పక్కనే నూతన శివాలయం వుండటం వల్ల భక్తులకు ఈ బావి నీళ్లు ఉపయోగపడతాయి అని తెలిపారు. చుట్టూ పక్కల వున్న వందలాది కుటుంబాలకు అందుబాటులో ఈ బావి నీళ్లు ను తీసుకుని రావాలని కార్పొరేషన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు భద్రం, ఫకీరు సాహిబ్, జెల్లా ఉపేంద్రర్, మల్లికార్జున్ రెడ్డి, చిన్న హుసేన్, షఫీ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి అన్నం ఫౌండేషన్ అండ

**ఖమ్మం, జూన్ 13, (జనంసాక్షి) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడుకు చెందిన పూనమల్ల కాంతమ్మ(75) దీర్ఘకాలిక అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె గత కొంతకాలంగా ఖమ్మం నగరంలోని సరిత క్లినిక్ సెంటర్ ప్రాంతంలో తన కుమార్తె వద్ద నివసిస్తున్నారు. సొంత ఇల్లు లేక చిన్న అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించలేని పరిస్థితిలో పడింది. ఈ విషయం తెలుసుకున్న అన్నం ఫౌండేషన్‌కు కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేయగా సంస్థ వెంటనే స్పందించింది. ఫౌండేషన్ అంబులెన్స్‌ను పంపించి ఖమ్మం నుంచి బూర్గంపాడుకు మృతదేహాన్ని ఉచితంగా తరలించింది. అనంతరం బూర్గంపాడులో కుమారుడు శ్రీను నివాసం వద్ద మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించింది. కార్యక్రమంలో అన్నం శ్రీనివాసరావుతో పాటు ది గాడ్ తెరిసా మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు. అన్నం ఫౌండేషన్ అందించిన సహాయానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగును సరళతరం చేస్తే తెలుగు కలకాలం నిలుస్తుంది : చంద్రగిరి వెంకటేశ్వర్లు

**ఖమ్మం కార్పొరేషన్,జూన్ 13 ( జనంసాక్షి)**
తెలుగును సరళతరం చేస్తే తెలుగు కలకాలం నిలుస్తుందని, అటువంటి తెలుగును మరింత అర్థవంతంగా సులభతరంగా చేసి ప్రపంచానికి తెలియజేసేందుకు తన వంతు పాత్రగా తెలుగును సరళతరం చేసేందుకు “లిపి” ని కనుగొన్నట్లు ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం ఎంపిపిఎస్ బస్వాపురం కు చెందిన ఉపాధ్యాయుడు చంద్రగిరి వెంకటేశ్వర్లు వెల్లడించారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఇసుక దిబ్బలపైన, తాళపత్ర గ్రంథములపై, శిల్పాలపైన చెక్కిన ప్రతి సందర్భంలోనూ మన పూర్వీకులు “లిపి” సరళతకు చోటు కల్పిస్తూ వచ్చారు. అలా రేపటి డిజిటల్ యుగపు అవసరాలకు అనుగుణంగా అక్షరాలను సంస్కరిస్తే అనే ఆలోచనతో తెలుగు భాషను తరళతరం చేయడం ద్వారా ఇప్పటి తరం తెలుగును నేర్చుకునేలా చేస్తే తెలుగు వెలుగు ఎప్పటికీ బ్రతికి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం విద్యార్థి దశలో ఉన్న వారు తెలుగును నేర్చుకోవడంలో ఎన్ని ఇబ్బందులు పడుచున్నారో మనం గమనిస్తున్నామని, ఇంగ్లీషు భాషను నేర్చుకున్నంత త్వరగా తెలుగును నేర్చుకోవడంలో విఫలం చెందుతున్నారని, దీనికి అతి పెద్ద కారణం ఒత్తులు. ఒత్తులకు ఎటువంటి ప్రాధాన్యత లేకున్నా, ఆ ఒత్తులను గుర్తు పెట్టుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దశలో ఒత్తులను ఉపాక్షర సహిత, హంసగీత ఆధారంగా సంస్కరిస్తే మన తెలుగు మరింత వికసిస్తుందని, శ్రీశ్రీ స్ఫూర్తిగా ముత్యాల్లాంటి తెలుగక్షరాలంటూ లిపి మీద లేనిపోని సెంటిమెంట్ పెట్టుకోవడం మాని, దాన్ని సంస్కరించినట్లయితే తన నిశ్చిత అభిప్రాయంగా ఆయన ప్రపంచ తెలుగు మహాసభ వారు ఈ విషయమై ఆలోచించడం మంచిదని “అనంతం” (1975 సం?లో) అనే పుస్తకంలో 196వ పేజీలో ఉటంకించారని గుర్తు చేశారు. దీనిని బట్టి మనం అర్థం చేసుకోవలసింది తెలుగు లిపిని సంస్కరిస్తే కలకాలం తెలుగును భావతరాల వారు సైతం ఆస్వాదిస్తారని, ప్రస్తుతం ఎవ్వరూ తెలుగంకెలను రాసే పరిస్థితిలో లేరాని ,వాటి జాడ దాదాపుగా కనుమరుగై పోయింది. ఈ దుస్థితి తెలుగు లిపికి రాకుండా ఉండాలన్నదే మన అభిప్రాయం అన్నారు.ఒత్తులను ఎలా సంస్కరించవచ్చు అనే దానిపై వివిధ కోణాల్లో తెలుగు లిపిపై దాదాపు 11 సంవత్సరాలుగా కృషి చేసి కొన్ని సవరణలను ప్రతిపాదించడం జరిగింది. దీనిపై ఉస్మానియా యూనివర్సిటీ, రవీంద్రభారతి, శ్రీ వెంకటేశ్వర



యూనివర్సిటీ, ఆంధ్రా యూనివర్సిటీలలో జరిగిన పలు చర్చా కార్యక్రమాలలో పాల్గొని చర్చించడం జరిగింది. దీనికి పలువురు విద్యావేత్తలు, భాషాపండితులు, మేధావులు నన్ను ప్రశంసించడం జరిగింది. కానీ తెలుగు లిపి సంస్కరణకు మరింత ప్రచారం కల్పించాలని, భావితరాలు తెలుగు లిపికి ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ముందుకు వచ్చానని తెలిపారు. తెలుగు ను బతికించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

## గంజాయి నిర్మూల లక్ష్యంగా నార్కోటి డాగ్ ‘రోలెక్స్’ తనిఖీలు

**పాలక వీడు జూన్ 13 (జనంసాక్షి):**
ప్రస్తుత సమాజంలో గాంజాయి లాంటి మాదక ద్రవ్యం మన యువతని సమాజాన్ని పట్టి పీడిస్తుందని దీనిని తరిమి కొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉండాలని ఎస్సై కొటేష్ అన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది శనివారం పాలకవీడు మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించామని ఎస్సై కొటేష్ తెలిపారు. గాంజా లాంటి మాదకద్రవ్యాల నిర్మూలన గుర్తింపు లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో మండల కేంద్రంలో హోటల్స్, టీ దుకాణాలు, మెడికల్ దుకాణాలు, కూర గాయల దుకాణాలు, పాఠశాల ప్రాంగణాలు, సిమెంట్ ఫ్యాక్టరీ ట్రాన్స్పోర్ట్ అడ్డాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు, సోదాలు నిర్వహించామనిదీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని. డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారు. ఎవరైనా గంజాయి ఉపయోగించి ఉపయోగించేవారు ఉన్నా సరఫరా చేసేవారు ఉన్నా అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు.



## నిందితున్ని కఠినంగా శిక్షించాలి




**సూర్యాపేట(జనంసాక్షి ):**
ఖమ్మం జిల్లా కేంద్రంలోని రాపర్తినగర్ లో మైనర్ బాలికపై దారుణానికి పాల్పడిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు నాగయ్య డిమాండ్ చేశారు.శనివారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చల్లమల్ల నర్సింహ, పిఒడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుకతో కలిసి ఆ సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులు, పేదవర్గాలపై దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా నిందితున్ని కఠినంగా శిక్షించాలని కోరారు.బాలిక కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేసియాతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పోతుగంటి వీరాచారి, హుస్సేన్, బిక్షం, లింగయ్య, శ్రీను, దుర్గా, గీత, జానకి, పద్మ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచార యత్నం కేసులో నిందితుడిని కఠినంగా శిక్షించాలి:గుర్రం వెంకట రమణ

**చింతపల్లి, జూన్ 13(జనంసాక్షి)**
ఖమ్మం పట్టణంలో 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచార యత్నం కేసులో నిందితుడిని కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చింతపల్లి మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నల్లగొండ జిల్లా గోరక్ష ప్రముఖ్ గుర్రం వెంకట రమణ మాట్లాడుతూ చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడులు, అత్యాచార యత్నాలు సమాజానికి మచ్చ తెచ్చే సంఘటనలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత బాలికకు న్యాయం జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, నిందితుడిపై పోక్సో చట్టం కింద కఠిన



చర్యలు తీసుకోవాలని కోరారు.మహిళలు, బాలికల భద్రత విషయంలో ప్రభుత్వం మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొని బాధిత కుటుంబానికి సంఘీభావం తెలిపారు.

# ప్రభుత్వ బడి : భవిష్యత్ తరాల ప్రగతికి అసలైన పునాది!

విలువ, శ్రమ (చెమట చుక్క) గొప్పతనాన్ని పిల్లలకు చిన్ననాడే నేర్పాలి. అందరితో కలిసి ఉండటం, అందరి క్షేమంలోనే తన క్షేమాన్ని చూసుకోవడమే నిజమైన మానవత్వమని వివరించాలి. కులం, మతం పేరుతో విభజన రాజకీయాలు నడుస్తున్న నేటి రోజుల్లో... పండుగ ఏదైనా ఊరంతా కలిసి జరుపుకుంటూ, ఒకరి కొకరు సహాయపడుతూ, శ్రమైక సౌందర్యానికి పట్టం కట్టిన నాటి గ్రామ సీమల గొప్పతనాన్ని పిల్లలకు చెప్పాలి.

**ఒక తరం కరిగింది... కొత్త ఉత్సాహంతో**

**ముందడుగు!**

కాలగర్భంలో మరో విద్యా సంవత్సరం కరిగిపోయింది. ప్రాథమిక, సెకండరీ స్థాయిల నుండి సుమారు నాలుగున్నర లక్షల మంది విద్యార్థులు పాఠశాల విద్య పూర్తి చేసుకుని బయటకు వెళ్లారు. వారి జీవిత గమ్యానికి మనం నేర్పిన నడవడికే బాటలు వేస్తుంది. గత అనుభవాలను మననం చేసుకుంటూ, రాబోయే కొత్త విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడి పట్ల సమాజానికి మరింత నమ్మకం కలిగేలా బోధన చేద్దాం. నవ సమాజాన్ని నిర్మిద్దాం.

**మార్పు ఎక్కడ వచ్చింది? (ఆత్మపరిశీలన)**

సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన నేటి కాలంలో విద్యార్థికి సామాజిక విలువలు, సంస్కారం, వినయం కరువవుతున్నాయి. ఆనాడు కేవలం




పుస్తక పఠనం, వినడం ద్వారానే 70 శాతం మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. కానీ నేడు ఆడియో, వీడియో వంటి డిజిటల్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చినా ఆశించిన స్థాయిలో ఉత్తీర్ణత సాధించలేకపోతున్నారు. ఎందుకు?

నేడు ఐఐటీ ఫౌండేషన్, ఒలింపియాడ్, కోడింగ్, రోబోటిక్స్ వంటి కొత్త కోర్సుల పేరుతో పిల్లలను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారు. తల్లిదండ్రులు కూడా స్కూల్ ఫీజు ఎంత? ఏసీ ఉందా? ఫ్యాన్ ఉందా? ఏ యూనిఫామ్ కొనాలి? అని ఆలోచిస్తున్నారే తప్ప. బడిలో ఏం నేర్పుతున్నారు, అర్హులైన ఉపాధ్యాయులు ఉన్నారా లేదా అని ప్రశ్నించడం లేదు. గొప్పల కోసం అప్పులు చేసి కార్పొరేట్ చదువులు చదివిస్తున్నారు. మనం పెట్టే ప్రతి రూపాయికి విలువ ఉందా లేదా అని తల్లిదండ్రులు ఆత్మపరిశీలన చేసుకోవాలి.

**ప్రభుత్వ బడి... అమ్మ ఒడి ఒక్కటే!**

ప్రభుత్వం కూడా ఉపాధ్యాయులకు స్వేచ్ఛాయుతమైన వాతావరణాన్ని కల్పించాలి. ఎలాంటి అదనపు ఒత్తిడి లేకుండా వారు కేవలం బోధనపైనే దృష్టి పెట్టేలా చర్యలు తీసుకోవాలి. ఉపాధ్యాయులు కూడా సమయపాలన పాటిస్తూ, అదనపు సంపాదన వైపు కాకుండా విద్యార్థుల భవిష్యత్తుపైనే శ్రద్ధ పెట్టాలి. ఎక్కడైనా లోపాలు ఉంటే పర్యవేక్షణ ద్వారా సరిదిద్దాలే తప్ప, కేవలం దండించడం వల్ల ప్రయోజనం లేదు.

ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలతో పోలుస్తూ ర్యాంకులు, 100 శాతం పాస్ వంటి టార్గెట్లు పెట్టడం వల్ల పిల్లల్లో సృజనాత్మకత దెబ్బతింటుంది. బట్టీల పద్ధతి (రోట్ లెర్నింగ్) వల్ల భవిష్యత్తులో సొంతంగా ఆలోచించే శక్తిని కోల్పోయి, ఇతరులపై ఆధారపడే పరిస్థితి వస్తుంది.

**ముగింపు**

ప్రభుత్వ బడి బతకడమంటే ఈ దేశంలో సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం, లౌకికత్వం బతకడమే. ప్రభుత్వ బడిని కాపాడుకోవడం అంటే భిన్నత్వంలో ఏకత్వం ఉన్న భారతదేశాన్ని కాపాడుకోవడమే. ఇంతటి ఉన్నతమైన ఆశయాలు కలిగిన ప్రభుత్వ బడిని రక్షించుకోవడానికి ఉపాధ్యాయులు, సమాజం కలిసికట్టుగా నడుం బిగించాలి. ప్రభుత్వ పాఠశాలే నేటి సమాజానికి, ఎందరో ఉద్యోగుల జీవితాలకు జీవనాధారమనే నిజాన్ని ఎన్నటికీ మరువరాదు



## వికలాంగునికి ఆర్థిక సాయం

**వలిగొండ, జున్ 13 (జనంసాక్షి)**

మండలంలోని మొగిలి పాక గ్రామానికి చెందిన మానసిక వికలాంగుడు, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు మచ్చ కృష్ణ కు మంజూరు అయిన ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఆయనకు అదే గ్రామానికి చెందిన పులిపలుల రాములు గౌడ్ 40 వేల రూపాయల విలువ గల ఇంటి నిర్మాణ సామాగ్రి( ఇనుము, సిమెంట్ ) శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మామిడి సతిరెడ్డి, పబ్బు ఎల్లయ్య, నిషాకర్ రెడ్డి, ఉక్కుర్తి ఎల్లయ్య, సింగం శ్రీను, ముద్దసాని నవీన్ రెడ్డి, మొగిలిపాక శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా తుడుం ప్రవీణ్ ఏకగ్రీవంగా ఎన్నిక

ఖమ్మం, (జనంసాక్షి) :

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలు ములుగు జిల్లా గోవిందరావుపేటలో ఈనెల 11,12 వ తేదీలలో నిర్వహించారు. ఈ విస్తృతస్థాయి సమావేశాలలో ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న ప్రవీణ్ ను రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది ఎన్నికైన సందర్భంగా పలువురు ప్రవీణ్ కు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ 2013 వ సంవత్సరం నుంచి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో అనేక పోరాటాలు నిర్వహిస్తూ ప్రస్తుతం ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న నన్ను రాష్ట్ర కమిటీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని నా బాధ్యతను మరింత పెంచుతూ నాకు ఇచ్చిన బాధ్యతను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మరింత ఉత్తేజంతో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దాంట్లో కృషి చేస్తానని తెలియజేశారు.



మాజీ రాజ్య సభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ పుట్టినరోజును పురస్కరించుకుని ఉమ్మడి నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు అయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కేతావత్ భీల్యా నాయక్ కేక్ కట్ చేయించి శాలువా పూల బొకేతో ఘనంగా సన్మానించి అనంతరం ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ రాజ్య సభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

కొండమల్లేపల్లి, జనంసాక్షి

## బాసర ట్రిబుల్ ఐటీ ఫలితాలలో స్టేట్ ర్యాంక్ సాధించిన భరత్ విద్యార్థిని

**మధిర, జూన్ 13 (జనంసాక్షి):**



పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి 573 /600 మార్కులను సాధించడమే కాకుండా, టీజేఆర్జేసీ స్టేట్ 8వ ర్యాంకును సైతం కైవసం చేసుకున్న భరత్ విద్యార్థిని కే.వీ.మనోస్విత ను భరత్ విద్యా సంస్థల అధినేతలు శీలం వెంకటరెడ్డి, విద్యాలత అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందు ముందు ఇంకా ఎన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తూ విలువలతో కూడిన విద్యను అందించడానికి తమ విద్యాసంస్థలు ఎప్పుడు ముందుంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హై స్కూల్ ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు , డీన్ రవీందర్ రెడ్డి గారు, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ ఉమా , ఇంచార్జ్ బెల్లంకొండ ప్రవంతి ,ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ కే.ప్రియాంక ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

# ప్రారంభోత్సవానికి నోచుకోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్

## బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం



**భువనగిరి, జూన్ 13 (జనంసాక్షి)**

భువనగిరి పట్టణంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చొరవతో వీధి వ్యాపారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఆధునిక వసతులతో వెజ్ అండ్ నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను నిర్మించారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ఆ మార్కెట్ ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడం దురదృష్టకరమని వారు విమర్శించారు. ఇటీవల మార్కెట్ భవనంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ వైర్లు, ప్రహరీ గోడల గ్రిల్స్ తదితర సామగ్రిని గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని, ఈ దొంగతనాల విలువ సుమారు రూ.25 లక్షల వరకు ఉంటుందని మున్సిపల్ కమిషనర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఫిర్యాదు చేసి వారం రోజులు గడిచినా ఇప్పటివరకు సంబంధిత ప్రజాప్రతినిధులు మార్కెట్‌ను సందర్శించి పరిస్థితిని సమీక్షించకపోవడం ఆందోళన కలిగిస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.

శాసనసభ్యుని క్యాంపు కార్యాలయం మార్కెట్‌కు సమీపంలోనే ఉన్నప్పటికీ, ఇప్పటివరకు మార్కెట్‌ను పరిశీలించకపోవడం, జరిగిన నష్టంపై స్పందించకపోవడం భువనగిరి పట్టణ అభివృద్ధిపై ఆయనకు ఉన్న చిత్తశుద్ధిపై ప్రజల్లో సందేహాలు కలిగిస్తున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో ఏఏ వస్తువులు దొంగిలించబడ్డాయో పరిశీలించేందుకు బీఆర్ఎస్ పట్టణ నాయకులు మార్కెట్‌ను సందర్శించి అధికారులను తాళాలు తెరవాలని కోరగా, తమ వద్ద తాళాలు లేవని అధికారులు తెలిపినట్లు వారు పేర్కొన్నారు. అయితే గతంలోనే కాంట్రాక్టర్ తాళాలను సంబంధిత అధికారులకు అప్పగించినట్లు సమాచారం ఉందని తెలిపారు. మార్కెట్ నిర్మాణం పూర్తయిన వెంటనే ప్రారంభోత్సవం జరిగి ఉంటే ప్రజాధనంతో నిర్మించిన ఈ ఆస్తికి ఎలాంటి నష్టం వాటిల్లేదే కాదని, రాజకీయ కారణాలతోనే ప్రారంభోత్సవాన్ని ఉద్దేశపూర్వకంగా వాయిదా వేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టుకు మాజీ ఎమ్మెల్యేకు పేరు వస్తుందనే ఉద్దేశంతో ఆలస్యం చేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు ఇప్పటికైనా ఎమ్మెల్యే వెంటనే స్పందించి, దొంగిలించబడిన సామగ్రిని తిరిగి సమకూర్చి, నెల రోజుల్లోపు ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పట్టణంలోని వీధి వ్యాపారులను సమీకరించి వారి చేతుల మీదుగానే మార్కెట్ ప్రారంభోత్సవం నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ శాఖ నాయకులు, పార్టీ కౌన్సిలర్లు, వివిధ విభాగాల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

### నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లిన ఓఎస్ఎఫ్ అకౌంటెంట్ నియామకాలు?

# జిల్లా అధికారి ఏకపక్ష నిర్ణయాలు?

విధులు నిర్వహిస్తున్న మహిళా సమాఖ్య (ఎమ్మెస్) అకౌంటెంట్లకే అదనపు బాధ్యతలు అప్పగించడం పట్ల నిరుద్యోగ యువత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.సమాచారం ప్రకారం, నల్లగొండ జిల్లాలో ఓఎస్ఎఫ్ పైలెట్ ప్రాజెక్టు అమలులో భాగంగా మర్రిగూడ, మునుగోడు, నాంపల్లి, గుర్రంపోడు, చింతపల్లి, చండూర్ మండలాలను ఎంపిక చేశారు. ఈ మండలాల్లో కొత్తగా ఏర్పాటయ్యే ఓఎస్ఎఫ్ కేంద్రాలకు ప్రత్యేకంగా అకౌంటెంట్లను నియమించి స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తారని ఆశించినప్పటికీ, ప్రత్యేక నియామక ప్రక్రియ చేపట్టకుండా ఇప్పటికే పనిచేస్తున్న ఎమ్మెస్ అకౌంటెంట్లకే బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది.దీంతో బీకాం, ఎంకాం, ఎంబీఏ (ఫైనాన్స్) వంటి అర్హతలు కలిగిన పలువురు నిరుద్యోగ యువత అవకాశాలు కోల్పోయినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని మండలాల్లో ఈ పోస్టుల కోసం నిరుద్యోగులు దరఖాస్తులు సమర్పించినట్లు సమాచారం. అయితే బహిరంగ నోటిఫికేషన్, ఎంపిక విధానం, ఇంటర్వ్యూల నిర్వహణ వంటి అంశాలపై స్పష్టత లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఓఎస్ఎఫ్ అకౌంటెంట్ పోస్టుల భర్తీకి సంబంధించి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారా? ఎంపిక ప్రక్రియ నిర్వహించారా? లేక నేరుగా ఎమ్మెస్ అకౌంటెంట్లకే బాధ్యతలు అప్పగించారా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

కొత్త పోస్టులకు నిరుద్యోగులను పరిగణనలోకి తీసుకోకుండా ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న వారికి అదనపు బాధ్యతలు అప్పగించడం ఎంతవరకు సమంజస మనే చర్చ సాగుతోంది. జిల్లా స్థాయి అధికారుల ఏకపక్ష నిర్ణయంతో ఈ ప్రక్రియ జరిగిందని, దీంతో అర్హులైన నిరుద్యోగులకు అన్యాయం జరిగిందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెబుతున్న నేపథ్యంలో కొత్త పోస్టులను బహిరంగంగా భర్తీ చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది.ఈ నేపథ్యంలో ఓఎస్ఎఫ్ అకౌంటెంట్ నియామకాలపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని నిరుద్యోగ యువత, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నియామకాల కోసం అనుసరించిన విధానం, మార్గదర్శకాలు, అధికారిక ఉత్తర్వులను బహిర్గతం చేసి పారదర్శకత పాటించాలని కోరుతున్నారు."ఓఎస్ఎఫ్ అకౌంటెంట్ పోస్టులకు ప్రత్యేక నియామక ప్రక్రియ నిర్వహించారా? బహిరంగ నోటిఫికేషన్ ఎందుకు జారీ చేయలేదు? అర్హులైన నిరుద్యోగులకు అవకాశం కల్పించారా? ఎమ్మెస్ అకౌంటెంట్లకే బాధ్యతలు అప్పగించడానికి ఉన్న అధికారిక నిబంధనలు ఏమిటి?" అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. జిల్లా యంత్రాంగం ఈ అంశంపై స్పందించి పూర్తి వివరాలను వెల్లడిస్తేనే ప్రజల్లో నెలకొన్న అనుమానాలకు తెరపడే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

### డబుల్ బెడ్ రూమ్ పెండింగ్ పనులను

# వెంటనే పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం సింగన్నగూడెం డబుల్ బెడ్ రూమ్ పనులను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో చేపట్టాల్సిన మౌలిక వసతుల పనులు, తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యాలు, అంతర్గత రహదారులు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చేలా సంబంధిత అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవికుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**తుర్కపల్లి, జూన్ 13 (జనంసాక్షి)**
తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి తల్లి మాజీ సర్పంచ్ సోక్కుల యశోదమ్మ మరణించడంతో ఆయన కుటుంబాన్ని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ శనివారం పరామర్శించారు .ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ బబ్బురి రవీంద్రనాథ్ గౌడ్, సర్పంచులు బద్దు నాయక్ ,చిన్న నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ రాగుల లతా మహేష్, నాయకులు గుంటి శ్రీశైలం, తుపాకీ బాలరాజు, గురు బాలరాజు, భాస్కర్ నాయక్ ,రామోజీ నాయక్ ,రాజేష్ నాయక్, కనకయ్య, మోహన్ నాయక్, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను అందజేసిన జిల్లా కలెక్టర్ దివాకర

కార్యక్రమం, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలపై వివరించారు.

ఈ సందర్భంగా ×జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ× తెలంగాణ రాష్ట్రంలో 24 సంవత్సరాల తర్వాత ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 2002 నాటి ఓటరు జాబితాతో ప్రస్తుత ఓటరు జాబితాను మ్యాపింగ్ చేయగా జిల్లాలో సుమారు 80 శాతం ఓటర్లు లింక్ అయ్యారని తెలిపారు. ఈ మ్యాపింగ్‌లో సుమారు 30 శాతం అనామలీలు గుర్తించబడగా, వాటన్నింటినీ క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించి ధృవీకరిస్తామని చెప్పారు.

జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి ఓటరు నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను స్వీకరిస్తారని తెలిపారు. మ్యాపింగ్ అయిన ఓటర్లు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలని సూచించారు. ఫారం సమర్పించని పక్షంలో ఓటరు హక్కు కోల్పోయే అవకాశం ఉండవచ్చని, అందు వల్ల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బీఎల్‌వోకు ఫారం అందించాలని కోరారు.ఇంటి పేర్లు, తండ్రి-కొడుకు పేర్లలో పోలికలు, వయస్సు వ్యత్యాసాలు తక్కువగా ఉండటం, ఇతర వివరాల్లో తేడాలు వంటి కారణాలతో, పేర్లలో లోపాలు ఉన్నా, ఇంటి పేరు మారినా, వ్యక్తిగత వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నా అనామలీలుగా నమోదయ్యే అవకాశం ఉంటుందని చెప్పారు.ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పోలింగ్ స్టేషన్ పరిధిలోని అనామలీల జాబితాను తీసుకొని సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. ప్రతి కేసును క్షేత్ర స్థాయిలో పరిశీలించి అవసరమైన పత్రాలు స్వీకరించి పరిష్కరించాలని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియను ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఆధారాలతో భద్రపరచాలని ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు.మ్యాపింగ్ కాని ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంతో పాటు ఎన్నికల సంఘం ఆమోదించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలని తెలిపారు. అన్‌మ్యాప్డ్ ఓటర్ల ప్రస్తుత నివాస స్థితి, గ్రామంలో ఉన్నారా లేదా, జీవించి ఉన్నారా, మరణించారా, శాశ్వతంగా వలస వెళ్లారా వంటి వివరాలను సేకరిస్తామని తెలిపారు. 1987 జూలై 1కు ముందు భారతదేశంలో జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని తెలిపారు. 1987 జూలై 1 నుంచి 2004 డిసెంబర్ 2 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి లేదా తల్లి ఎవరి అయినా ఒకరి జనన లేదా గుర్తింపు పత్రం సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. 2004 డిసెంబర్ 2 తర్వాత జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి, తల్లి ఇద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు.

భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రతి పౌరుడికి సమాన ఓటు హక్కు కల్పించడం భారతదేశ బలమన్నారు. ఓటు హక్కు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని సూచించారు.

ఈ సందర్భంగా రైతు అంశాలపై స్పందిస్తూ, ఈ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణాన్ని కొంత మేర తగ్గిస్తూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, ముఖ్యంగా కాలువల టెయిల్ ఎండ్ ప్రాంతాలు, బోర్‌వెల్ ఆధారిత గ్రామాల్లో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. మీడియా ద్వారా ఇట్టి అంశాలపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన అధ్యక్షుని సన్మానించిన ఉద్యమకారులు



**వలిగొండ,జున్ 13( జనం సాక్షి )**
మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా నియమితులైన బత్తిని సహదేవ్ గౌడ్ ను ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమానికి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కమిటీని వేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఉద్యమకారుల ఫోరం నాయకుడు బత్తిని సహదేవ గౌడ్ ను అధ్యక్షునిగా నియమించడం పట్ల ఆయన వర్షం వ్యక్తం చేశారు. అనంతరం నూతన అధ్యక్షుడు సహదేవ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీని మాట తప్పకుండా నెరవేరుస్తుందని, తనను సన్మానించిన ఉద్యమకారుల ఫోరం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, ఫోరం గౌరవ అధ్యక్షుడుకళ్లెం లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య, ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధ మల్ల మల్లమ్మ, చిలుగూరిసత్తిరెడ్డి, బత్తిని రవీందర్, మల్లం వెంకటేశం,బొడిగేసుదర్శన్, కదిరేని స్వామి,కొండూరు సత్తయ్య,దండ మల్లికార్జున్, సుంకి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలే బలం : మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

**గుర్రంపోడు: జూన్ 13 (జనంసాక్షి)**
నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం, సార్ ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడం, అలాగే బిలఏ ల బాధ్యతలు, విధులపై స్పష్టత తీసుకురావడం లక్ష్యంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని గుర్రపోడ్ మండలం బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ మాట్లాడుతూ, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామాలలో విస్తృతంగా నిర్వహించి ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. అలాగే సార్ ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా కృషి చేయాలని కోరారు. బూత్ స్థాయిలో ప్రతి ఒక్కరు చురుకుగా పనిచేసి ఓటరు జాబితాల సవరణ, పరిశీలన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.అదేవిధంగా, 2026 జూన్ 16న హాలియా పట్టణం లోని లక్ష్మి నర్సింహా గార్డెన్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, సార్ ఓటరు నమోదు కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్,ఎస్ ప్రవీణ్ కుమార్ , మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ,ఎమ్మెల్సీ కోటి రెడ్డి , మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ముఖ్య అతిథులు గా హాజరుకానున్నారని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.



### పోలియోను జయించి.. రక్తదానంతో

# ప్రాణదాతగా మారిన మధుసూదన్

- వికలాంగత్వం అడ్డుకాదు అని నిరూపించిన చిల్పకుంట్ల యువకుడు
- నేడే ప్రపంచ రక్తదాన దినోత్సవం



**నూతనకల్ జూన్ 13 (జనంసాక్షి)**
పుట్టుకతోనే వికలాంగుడు... చిన్నతనంలో పోలియో బారిన పడ్డాడు. అయినప్పటికీ తన జీవితాన్ని నిరాశకు కాకుండా రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచాడు ఆపద లో ఉన్నవారికి అండగా నిలుస్తూ రక్త దానాన్ని తన జీవిత ధ్యేయంగా మార్చుకున్నాడు. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బత్తుల మధుసూదన్ నేడు ఎంతోమందికి స్ఫూర్తిదాయక వ్యక్తిగా నిలిచాడు. బత్తుల ఎల్లయ్య, వెంకటమ్మ దంపతుల కుమారుడైన మధుసూదన్ గత పదేళ్లుగా నిరంతరంగా రక్తదానం చేస్తూ అనేక మంది ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఇప్పటి వరకు 80 సార్లు రక్తదానం చేయడమే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వారికి ఏడు సార్లు ప్లేట్లెట్స్ దానం చేసి ప్రాణదాత గా నిలిచాడు. సాధారణంగా వికలాంగత్వం కారణంగా చాలామంది వెనుకడుగు వేస్తుంటే, మధుసూదన్ మాత్రం తన శారీరక పరిమితులను అధిగమించి సేవా మార్గాన్ని ఎంచుకున్నాడు. రక్తం కోసం ఫోన్ వచ్చిన వెంటనే స్పందిస్తూ, అవసరమైన వారికి సహాయం చేయడంలో ఎప్పుడూ ముందుంటాడు. అతని సేవల వల్ల ఎన్నో కుటుంబాల్లో ఆనందం నిండిందని స్థానికులు ప్రశంసిస్తున్నారు. మధుసూదన్ చేస్తున్న సేవలను గుర్తించిన మాతృదేవో-పితృదేవో సంస్థ ఇటీవల ఆయనకు "సేవా రత్న" పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించింది. ఈ పురస్కారం ఆయన సేవా తపనకు నిదర్శనంగా నిలిచింది. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా మధు సూదన్ వంటి వ్యక్తులు సమాజానికి ఆదర్శ మని, రక్తదానం ద్వారా మరెందరో ప్రాణాలను కాపాడవచ్చని వైద్యులు, సామాజిక సేవకులు పేర్కొంటున్నారు. వికలాంగత్వం శరీరానికేగాని సేవ చేయాలనే సంకల్పానికి కాదు అనే మాటను తన జీవితంతో నిరూపిస్తూ, రక్తదానాన్ని మానవసేవగా భావించి ముందుకు సాగుతున్న మధుసూదన్ నిజంగా యువతకు ఆదర్శప్రాయుడు.



అతని సేవా ప్రయాణం మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

**మధుసూదన్ అభిప్రాయం..**
పోలియో కారణంగా నేను వికలాంగుడి నైనా, సమాజానికి ఉపయోగ పడాలనే ఆలోచన ఎప్పుడూ నాలో ఉండేది. రక్తదానం వల్ల ఒకరి ప్రాణం నిలబడితే అంతకంటే గొప్ప సంతృప్తి మరొకటి ఉండదు. గత పదేళ్లుగా రక్తదానం చేస్తూ ఎంతోమంది జీవితాల్లో వెలుగు నింపగలిగాను. ఇప్పటివరకు 80 సార్లు రక్తదానం చేయడం, 7 సార్లు ప్లేట్లెట్స్ దానం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. రక్తానికి ప్రత్యామ్నాయం లేదు. ప్రతి ఆరోగ్యవంతుడు క్రమం తప్పకుండా రక్తదానం చేసి ప్రాణదాతగా మారాలి. వికలాంగత్వం సేవకు అడ్డంకి కాదని నా జీవితంతో నిరూపించాలనేదే నా సంకల్పం. భవిష్యత్తులో కూడా రక్తదాన సేవలను మరింత విస్తృతంగా కొనసాగి స్తాను. అని మధుసూదన్ తెలిపారు.

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలే వెన్నెముక

- సభ్యత్వ నమోదు, ఓటరు నమోదు కార్యక్రమాలను విజయవంతం చేయాలి
- మాజీ ఎమ్మెల్యేనోముల భగత్ కుమార్



**హాలియా, జూన్ 13 జనంసాక్షి:**
నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంచాలని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు, ఓటరు నమోదు, బూత్ స్థాయి బాధ్యతలపై చర్చించేందుకు అనుముల, నిడమనూరు, త్రిపురారం, తిరుమలగిరి మండలాలకు చెందిన పార్టీ ముఖ్య నాయకులతో ఆయన శనివారం సమన్వయ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టి ప్రతి కార్యకర్త తనకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా కృషి చేయాలని కోరారు. బూత్ స్థాయిలో నాయకులు చురుకుగా పనిచేసి ఓటరు జాబితాల పరిశీలన, సవరణ కార్యక్రమా లను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ నెల 16న హాలియాలోని లక్ష్మీనరసింహ గార్డెన్‌లో నిర్వహించనున్న పార్టీ సభ్యత్వ నమోదు, ఓటరు నమోదు కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్ష మయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు, ప్రజాప్రతి నిధు లు, నాయకులు సమష్టిగా కృషి చేయాలని నోముల భగత్ కుమార్ కోరారు.

# మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలి

### బిసి సంఘం నాయకులు డిమాండ్



నేరేడుచర్ల జూన్ 13 (జనంసాక్షి) :
ఖమ్మం జిల్లాలో రజక బాలికపై అత్యాచారం జరిపి హత్యాయత్నం చేసిన మహమ్మద్ గౌస్ పాషాను కఠినంగా శిక్షించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, బీసీ జేఏసీ నాయకులు జింకల భాస్కర్ సరికొప్పుల నాగేశ్వరావు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజమూరి మల్లయ్య కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగ నాగరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రజిక బాలికపై జరిగిన దమన కాండను నిరసిస్తూ సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఇటీవల కాలంలో నేరాలకు పాల్పడ్డ నిందితులకు సరైన శిక్ష పడకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని, ముఖ్యంగా రాజకీయ జోక్యం లేకుండా పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చి నిందితులపై చర్య తీసుకునే విధంగా వారికి సహకరించాలని నిందితులకు సరైన శిక్ష పడితే ఇలాంటి సంఘటనలు జరగవని, బాధితురాలు కోలుకోగానే ఆ అమ్మాయికి ఉన్నత చదువులు చదివించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి వారికి వసతిగృహం నిర్మించి ఇవ్వడంతో పాటు 25 లక్షల ఎక్స్ గ్రేషియో చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కేసు తొందరగా విచారణ జరగాలంటే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని. అలాగే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాల లాగానే బీసీ అట్రాసిటీ చట్టాలు రూపొందించాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు వాస పల్లయ్య, భత్తిని శ్రీనివాస్, రెడ్డిపల్లి బిక్షం, బండి శ్రీనివాస్, గోలి వెంకట్, రెడ్డిపల్లి రాంప్రసాద్, కాపర్తి శ్రీనివాస్, మొగరాల సత్యానారాయణ, జంపాల శ్రవణ్, రెడ్డిపల్లి వినయ్, తదితరులు పాల్గొన్నారు.




# సంకల్ప్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
ఇటీవల కాలంలో చెట్టు పై నుంచి పడి నడుములు విరిగిన పట్టణంలోని 14 వ వార్డుకి చెందిన నక్క శ్రీనుకి సంకల్ప్ ఫౌండేషన్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని సంకల్ప్ ఫౌండేషన్ సభ్యులు ఇందిరాల నరేష్ శనివారం అందించారు. ఈ సందర్భంగా ఇందిరాల నరేష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి తమ వంతు ఆర్థిక సహాయ సహకారం అందిస్తామన్నారు. ఈ సంకల్ప్ ఫౌండేషన్ అధ్యక్షులు కుక్కల వేణు ప్రసాద్, ఉపాధ్యక్షులు అనంత నరేష్ అలాగే ఫౌండేషన్ సభ్యులంతా కలిసి గత రెండు సంవత్సరాలుగా ఆపదలో ఉన్నవారికి తమ వంతు సహాయాన్ని అందించి నెల నెల ముగ్గురికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఇంత మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్న, ఆర్థిక సహాయం అందిస్తున్న ఫౌండేషన్ కి నక్క శీను కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరాల నరసింహారావు, శివ, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, నరసయ్య, రమేష్, మంగతాయారు, జయమ్మ, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు. సంకల్ప్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం హుజూర్ నగర్, (జనంసాక్షి): ఇటీవల కాలంలో చెట్టు పై నుంచి పడి నడుములు విరిగిన పట్టణంలోని 14 వ వార్డుకి చెందిన నక్క శ్రీనుకి సంకల్ప్ ఫౌండేషన్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని సంకల్ప్ ఫౌండేషన్ సభ్యులు ఇందిరాల నరేష్ శనివారం అందించారు. ఈ సందర్భంగా ఇందిరాల నరేష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి తమ వంతు ఆర్థిక సహాయ సహకారం అందిస్తామన్నారు. ఈ సంకల్ప్ ఫౌండేషన్ అధ్యక్షులు కుక్కల వేణు ప్రసాద్, ఉపాధ్యక్షులు అనంత నరేష్ అలాగే ఫౌండేషన్ సభ్యులంతా కలిసి గత రెండు సంవత్సరాలుగా ఆపదలో ఉన్నవారికి తమ వంతు సహాయాన్ని అందించి నెల నెల ముగ్గురికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఇంత మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్న, ఆర్థిక సహాయం అందిస్తున్న ఫౌండేషన్ కి నక్క శీను కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరాల నరసింహారావు, శివ, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, నరసయ్య, రమేష్, మంగతాయారు, జయమ్మ, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముత్తిరెడ్డిగూడెంలో మండల ఉద్యమకారుల ఫోరం ఏర్పాటు

### అధ్యక్షుడిగా నిమ్మ శేఖర్ రెడ్డి నియామకం

**మోటకొండూరు, జూన్ 13 (జనంసాక్షి):**
ఊరు చిన్నది ? ఉద్యమం పెద్దది" అని పేరుగాంచిన మోటకొండూరు మండలం లోని ముత్తిరెడ్డిగూడెం ఉద్యమ గడ్డపై తెలంగాణ మలిదశ ఉద్యమకారుల మండల ఫోరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల ఫోరం నూతన అధ్యక్షుడిగా నిమ్మ శేఖర్ రెడ్డి నియామకమయ్యారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుల రాష్ట్ర ఫోరం అధ్యక్షులు పూస శ్రీను అధ్యక్షతన ఈ నియామక కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీను మాట్లాడుతూ, తెలంగాణ సాధన కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారు లందరికీ తప్పకుండా న్యాయం జరిగేలా ఫోరం కృషి చేస్తుందని, వారి హక్కుల సాధ నకై నిరంతరం పోరాడుతుం దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫోరం కోశాధికారి బుడిగె ఐలయ్య, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు మరియు మలిదశ ఉద్య మకారులు జోరుక ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మరియు ఉద్యమ కారులు చాడ శశిధర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆడెపు శ్రీను తదితర ప్రముఖ ఉద్యమకారులు పాల్గొన్నారు.

**ఉద్యమ నేత పసునూరి నరసింహులు పరామర్శ**
తెలంగాణ సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ముత్తిరెడ్డిగూడెం నాటి రాజకీయ జేఏసీ చైర్మన్ పసునూరి నరసింహులు గత



కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫోరం నాయకులు మరియు స్థానిక ఉద్యమకారులు ఆయన నివాసానికి వెళ్లి, నరసింహులు ని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు.

# అభివృద్ధిని అడ్డుకునే విమర్శలు మానుకుని సహకరించాలి

## పారుపల్లి విజయ్ కుమార్



**మధిర, జూన్ 13 (జనంసాక్షి) :**
మధిర మున్సిపాలిటీ అభివృద్ధిపై బీఆర్ఎస్ నాయకులు లింగాల కమల్ రాజ్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, అవి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేస్తున్న విమర్శలని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్ పేర్కొన్నారు.మధిర పట్టణ అభివృద్ధిని వేగవంతం చేయడానికి ప్రజాప్రతి నిధులు, అధికారులు, నిపుణుల సూచనలతో ఏర్పాటు చేసిన డెవలప్మెంట్ కమిటీ కేవలం సలహాలు, సమన్వయం కోసం మాత్రమే పనిచేస్తోందని ఆయన తెలిపారు. ప్రజలు ఎన్నుకున్న కౌన్సిలర్ల అధికారాలను తగ్గించే ఉద్దేశం ఎక్కడా లేదని, ప్రతి నిర్ణయం ప్రజాస్వామ్యబద్ధం గానే తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.ప్రోటోకాల్ గురించి ప్రస్తుతం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడటం ఆశ్చర్యకరమని విమర్శించారు. వారి పాలనలో జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న సమయంలో మున్సిపాలిటీలో ప్రోటోకాల్ పాటించకుండానే కార్యక్రమాలు నిర్వహించిన సందర్భాలు అనేకం ఉన్నాయని గుర్తుచేశారు. పదేళ్ల పాటు ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉండగా, నేడు అభివృద్ధి పనులు ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమేనన్నారు.
మధిరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయని, ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. సాంకేతిక కారణాల వల్ల కొంత ఆలస్యం జరిగినప్పటికీ, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పై మాట్లాడే స్థాయి లింగాల కమల్ రాజ్‌కు లేదని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న మల్లు భట్టి విక్రమార్క గారి నాయకత్వంలో మధిర నియోజకవర్గం, మధిర మున్సిపాలిటీ, మధిర మండలాన్ని రాష్ట్రంలో ఆదర్శ ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.మధిర ప్రజలు అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పాలన అందిస్తామని చెప్పారు. ప్రతిపక్ష హోదాలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు అనవసర ఆరోపణలు చేయకుండా, ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మక సూచనలు చేస్తే స్వాగతిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోనధని కుమార్ కౌన్సిలర్ వెంకటరమణ నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు జిల్లా కాంగ్రెస్ నాయకులు మిర్యాల వెంకటరమణ గుప్తా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి సర్పంచ్ సంపసాల రామకృష్ణ మధిర నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోదుగు బాబు, సాలిక సురేష్, నకిరేకంటి గోవింద్ పాల్గొన్నారు.



# సుపరిపాలనకు 12 వసంతాలు

# ఖమ్మం అభివృద్ధికి కేంద్రమే అండ!

### ప్రపంచ పటంలో దేశాన్ని శిఖరాగ్రాన నిలిపిన ప్రధాని మోదీ

### మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు

**ఖమ్మం కార్పొరేషన్,జూన్ 13(జనంసాక్షి)**
గడచిన 12 ఏళ్లలో ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో సుభిక్షంగా వర్ధిల్లుతోందని, ప్రపంచ దేశాల ముందు భారతదేశం అత్యంత గౌరవప్రదమైన శిఖరాగ్ర స్థాయికి చేరుకుందని బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు ఉద్ఘాటించారు.
ప్రధాని నరేంద్ర మోదీ పదవీ బాధ్యతలు చేపట్టి విజయవంతంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ, ఖమ్మం జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయల నిధులను పారదర్శకంగా మంజూరు చేస్తోందని నాయకులు స్పష్టం చేశారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, సంక్షేమం మరియు మౌలిక వసతుల కల్పనలో కేంద్రం అందిస్తున్న సహకారాన్ని గణాంకాలతో సహా వివరించి ప్రతిపక్షాలకు దీటైన సమాధానం ఇచ్చారు. పట్టణ ప్రగతి, గృహ నిర్మాణం, ఉపాధి కల్పనలో దేశవ్యాప్తంగా ప్రగతి సాధించాలని,జాతీయ రహదారులు, రైల్వే నెట్‌వర్క్ తో కనెక్టివిటీలో ప్రగతి సాధించారని, సబకే సాత్... సబకా వికాస్ మూల మంత్రంగా మోదీ 12 ఏళ్ల సూపర్ పాలన అందించారని సవివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు వాకధాని పుల్లారావు యాదవ్, నంబూరి రామలింగేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రుద్ర ప్రదీప్ , గోంగూర వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వరరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు నకిరేకంటి వీరభద్రం, రవి రాథోడ్ , బండారి నరేష్ కిసాన్ మోర్చా రవి గౌడ్, బోయినపల్లి సురేష్, కందుల శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రయాణికుల ఆరోగ్య భద్రతలో సత్తుపల్లి ఆర్టీసీ ముందుంటుంది డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ

### ఐదేళ్లుగా దాతల సహకారంతో కల్లూరు బస్టాండులో మజ్జిగ పంపిణీ

### ఆర్టీసీ సేవలు అభినందనీయం కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు

**కల్లూరు జూన్ 13(జనం సాక్షి)**
ప్రయాణికుల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తూ సత్తుపల్లి ఆర్టీసీ వారు వేసవిలో దాతల సహకారంతో ఉచితంగా మజ్జిగ , ఓ ఆర్ ఎస్ పాకెట్ల పంపిణీ అభినందనీయమని కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు లు అన్నారు. శనివారం కల్లూరు బస్టాండ్లో 65 రోజులుగా నిరంతరయంగా కొనసాగిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం ముగింపు సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. గత ఐదు సంవత్సరాలుగా కల్లూరు బస్టాండులో ప్రయాణికుల సౌకర్యార్థం వేసవిలో వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకు దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేస్తూ ఉండడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. ఈ వేసవిలో ఏప్రిల్ 10వ తేదీ నుండి జూన్ 13వ తేదీ వరకు దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేసి అందరి మనసులను గెలుచుకున్న సత్తుపల్లి డిపో అధికారులను వారు అభినందించారు. డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఇదే వరవడిని ప్రతి సంవత్సరం కొనసాగించే విధంగా ప్రయత్నం చేస్తామని ప్రయాణికుల ఆరోగ్య భద్రత ముఖ్యమని అన్నారు. ఎక్కడా లేనివిధంగా కల్లూరు బస్టాండులో ఓఆర్ఎస్ పాకిట్ల పంపిణీ ,మజ్జిగ పంపిణీ, మినరల్ వాటర్ ఏర్పాట్లు దాతలు సహకారంతో జరగడం సంతోషకరమని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలను డిపో మేనేజర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, దాసరి సుధారాణి, గుండ్ల పుల్లారావు, నాయకులు ఖమ్మంపాటి వీరాస్వామి, యాసా శ్రీకాంత్, ఆళ్లకుంట నరసింహారావు, యనుముల రాము, ధరావత్ రవి లతోపాటు విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కంట్రోలర్ యంగల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చర్లగూడెం భూనిర్వాసితుల ఆవేదన

### 12 సంవత్సరాలు గడిచినా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కోసం ఎదురుచూపులే

**మర్రిగూడ,జూన్ 13 (జనంసాక్షి)**



చర్లగూడెం ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ భూములు, ఇళ్లు కోల్పోయి నిర్వాసితులైన కుటుంబాలు ఇప్పటికీ పూర్తి స్థాయిలో పునరావాసం, పునరుద్ధరణ (ఆర్అండ్ఆర్) ప్యాకేజీ కోసం ఎదురుచూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.ప్రాజెక్టు ప్రారంభమై దాదాపు 12 సంవత్సరాలు గడిచినా, అర్హత ఉన్న కొంతమంది భూ నిర్వాసితులకు ఇప్పటికీ ఆర్అండ్ఆర్ ప్రయోజనాలు అందలేదని నిర్వాసితులు ఆరోపిస్తున్నారు. ప్రాజెక్టు కోసం తమ భూములు, ఇళ్లు త్యాగం చేసి ప్రభుత్వానికి సహకరించినప్పటికీ, న్యాయం కోసం ఏళ్ల తరబడి కార్యాలయాలు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగాల్సి వస్తోందని వాపోతున్నారు.చండూరు ఆర్డీవో కార్యాలయం చుట్టూ గత రెండు సంవత్సరాలుగా తిరుగుతున్నప్పటికీ తమ సమస్యలకు పరిష్కారం లభించడం లేదని, అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నిర్వాసితులు పేర్కొన్నారు. తమకు రావాల్సిన హక్కులను మాత్రమే కోరుతున్నామని, దయాదాక్షిణ్యాలు అడగడం లేదని వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా నిర్వాసితురాలు సంకబుడ్డి నర్సమ్మ మాట్లాడుతూ, "మా కన్నీళ్లు, మా కష్టాలు, మా త్యాగాలు ఎవరి దృష్టికి రావడం లేదు. భూములు కోల్పోయిన ప్రతి నిర్వాసిత కుటుంబానికి న్యాయం జరగాలి" అని విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని పెండింగ్‌లో ఉన్న ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అంశంపై సమగ్ర విచారణ జరిపి, అర్హులైన నిర్వాసితులకు న్యాయం చేయాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి.

# టిజిఎస్ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం పై పురోగతి : జోస్న

**నల్లగొండ,జూన్ 13,(జనంసాక్షి):** టిజిఎస్ఆర్టీసీ ప్రభుత్వం లో విలీనం పై పురోగతి పై స్పష్టత వస్తుంది అని కార్మికుల చిరకాల స్వప్నం నెరవేరే టైం వచ్చింది అని రీజినల్ మేనేజర్ జోస్న తెలిపారు.గత ఏప్రిల్ లో సమ్మె కారణంగా మూడు ముఖ్యమైన అంశాలు పై క్యాబినెట్ సబ్ కమిటీ పరిశీలించి సానుకూలంగా పరిగణించింది అని ఆమె తెలిపారు ఇందులో ముక్యంగా 2021 వేతన సవరణ ఫిట్మెంట్ 11% తో కలిపి అలాగే యూనియన్ వేరిఫికేషన్, ప్రభుత్వం లో విలీనం చేయాలని అంశాల మీద కసరత్తు జరుగుతున్నట్టు ఆలాగే ఎన్నికల ప్రక్రియ కూడా త్వరలో ఉంటుంది అని ఆమె తెలిపారు.

# పినపాక పట్టీనగర్- జిన్నెగట్టు రోడ్డును బాగుచేయండి మహాప్రభో

### - సీపీఎం ఆధ్వర్యంలో గ్రామస్థుల ఆందోళన

**బూర్గంపహాడ్ జూన్ 13 (జనంసాక్షి)**
పినపాక పట్టీనగర్ పంచాయతీ నుంచి ఉప్పుసాక పంచాయతీ జిన్నెగట్టు, ఒడ్డుగూడెం గ్రామాలకు వెళ్లే బీటీ రహదారి ఏడు కిలోమీటర్లు గుంతలు, బురదతో అధ్వాన్నంగా ఉందని.. ఈ రహదారిని తక్షణమే బాగు చేయించాలని సీపీఎం ఆధ్వర్యంలో జిన్నెగట్టు, ఒడ్డుగూడెం గ్రామాల ప్రజలు శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఏడాది గ్రామసభల సమయంలో రోడ్డు బాగుచేయిస్తామని తీర్మానాలు చేస్తున్నారే తప్ప ప్రభుత్వాలు మారినా ఈ సమస్య పరిష్కారం కావడంలేదని మండిపడ్డారు. ఉప్పుసాకలో ఆశ్రమ పాఠశాల ఉండటంతో వందలాది మంది పిల్లలు అక్కడే చదువుకుంటున్నారని.. ఆ పిల్లలను చూసేందుకు తల్లిదండ్రులు ప్రతివారం వస్తుంటారని, ఈ రహదారిలో వారు ప్రయాణించాలంటే గోతులు, బురద మధ్యే ప్రయాణం చేయాల్సి వస్తుందని, ఈ రహదారిపై ప్రయాణం నరకంగా మారిందని, ఈ దారిలో ప్రమాదాలు సైతం చోటుచేసుకుంటున్నాయని గుర్తుచేశారు. ఈ విషయంపై పంచాయతీ పాలకులు కానీ, ఐటీడీఏ పీవో గానీ స్పందించి ఏడు కిలోమీటర్ల దూరం బీటీ రోడ్డు వేయించి సమస్యను పరిష్కరించాలని అగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళన చేసిన వారిలో గ్రామస్థులు కుర్సా తిరుపతయ్య, బొల్లి శ్రీను, రవికుమార్, ఎడమ వెంకటేశ్వర్లు, సోడె లక్ష్మి, కుర్స ఎర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 15న అర్వపల్లిలో బీఆర్ఎస్ బి ఎల్ ఓ సమావేశాన్ని జయప్రదం చేయండి

**తుంగతుర్తి జూన్ 13 (జనంసాక్షి)**
అర్వపల్లి మండల కేంద్రంలోని లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 15న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అధ్యక్షతన బీఆర్ఎస్ బూత్ లెవెల్ ఏజెంట్లు, డిజిటల్ సభ్యత్వ ఇంచార్జీల సమావేశం జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ మాజీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య తెలిపారు. ఈ మేరకు శనివారం పార్టీ కార్యాలయం లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు, ఈ సమావేశానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి, రాష్ట్ర బీఆర్ఎస్ కార్యదర్శి, సూర్యాపేట జిల్లా ఇన్చార్జి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, నియోజకవర్గ సభ్యత్వ ఇంచార్జీ యలగందుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. కావున ప్రతి గ్రామం నుంచి బూత్ ఏజెంట్లు, సభ్యత్వ ఇంచార్జీలు, సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తప్పనిసరిగా పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండగాని రాములు గౌడ్, వెంపటి గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, గోపగాని రమేష్, శ్రీనివాస్,నాగమల్లు వెంకటేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి లో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

**తుంగతుర్తి జూన్ 13 (జనంసాక్షి)**
తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కేక్ కట్ చేసి మిఠాయి పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ లింగయ్య యాదవ్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదవ రాజ్యాధికార సాధన సమితి జిల్లా అధ్యక్షుడు ఉప్పుల నాగమల్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములు గౌడ్, గోపగాని రమేష్ గౌడ్, గోపగాని శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లకావత్ యాకు నాయక్, నల్లబెల్లి వెంకటేష్, బొజ్జ సాయికిరణ్, కొండగడుపుల వెంకటేష్, తడకమళ్ళ మల్లికార్జున్, పోలేపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.





## సంఘబంధ భవనం, అంగన్వాడీ కేంద్రం శంకుస్థాపన

**నేరేడుచర్ల జూన్ 13 ( జనంసాక్షి):**
మండలంలో మేడారం గ్రామంలో రాష్ట్ర భారీ నీటి పారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో,మేడారం గ్రామంలో ఎంజీఎన్ ఆర్ఈజీఎస్ నిధులతో 12 లక్షలతో సంఘ బంధం భవనము,అంగన్వాడీ కేంద్రం 10 లక్షల రూపాయలతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకట్ రెడ్డి ఎంపీడీవో, ఎంపీఓ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మేడారం గ్రామ సర్పంచ్ పారేపల్లి సత్యనారాయణ, కల్లూరు సర్పంచ్ చలసాని మంజుల శ్రీనివాసరావు,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు,మేడారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట కృష్ణారావు,జీల చెరువు చైర్మన్ మామిడి వెంకటేశ్వర్లు,నేరేడుచర్ల మార్కెట్ చైర్మన్ విజయలక్ష్మి నరసింహులు వైస్ చైర్మన్ తాళ్లూరు సురేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు కర్ణం రామానర్సు, పళ్ళ అంజయ్య, గొట్టె ముక్కుల ముక్కంటి, సోం వెంకటి, కటికోలా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పత్తాలేని రాజీవ్ యువ వికాసం పథకం.!

### పథకం కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులు.?

**పి.ఏ.పల్లి,జూన్ 13(జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం కోసం నిరుద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్నారు. చదువుకొని మధ్యలో చదువు ఆపేసిన నిరుద్యోగులు, పట్టభద్రులు ఏదైనా బిజినెస్ పెట్టుకుని కుటుంబానికి ఆసరా అవుదాం అనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిరుద్యోగులను ఊరించి,ఆశపెట్టి రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయడం లేదని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



## ఘనంగా బడుగుల లింగయ్య యాదవ్ పుట్టిన రోజు వేడుకలు

**నేరేడుచర్ల జూన్ 13 (జనంసాక్షి):**
మాజీ రాజ్యసభ సభ్యులు, సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ పుట్టిన రోజు వేడుకలను నేరేడుచర్ల మండల కేంద్రంలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు, మాజీ డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి యల్లబోయిన లింగయ్య యాదవ్,పట్టణ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, వస్కుల సుదర్శన్, కౌన్సిలర్లు , సర్పంచ్లు, వార్డ్ మెంబర్ లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శంభు లింగేశ్వర స్వామి వారికి వారి మాస కళ్యాణోత్సవము, అన్నదానము

**మేళ్లచెరువు (జనంసాక్షి)**
దక్షిణ కాశీగా విరాజిల్లు తున్న శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవ స్థానములో పుష్య మాసము మాస శివరాత్రి పర్వదిన సందర్భముగా ఉదయం మహాన్యాస రుద్రాభిషేకము అనంతరము శ్రీ స్వామి వారి మాస కళ్యాణమును ఆలయ అర్చకులు వైభవముగా జరిపించినారు. తదుపరి నీరాజన మంత్ర పుష్పము, భక్తులకు తీర్థ ప్రసాద వినియోగము అనంతరము అన్నదానము నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి నాగేళ్ల శంభిరెడ్డి, ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ మరియు సభ్యులు పెండ్లి లచ్చయ్య, బుస్సా రామారావు, ఆలయ అర్చకులు కొంకపాక శివ విష్ణు వర్ధన్ శర్మ, ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, దేవాలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## నాంపల్లి మండలంలో సిపిఐ పార్టీలో భారీగా చేరికలు

### ఎర్ర జెండా పట్టిన రేవల్లీ సర్పంచ్ బట్టు శ్రీను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**నాంపల్లి,జూన్ 13 (జనంసాక్షి)**
నాంపల్లి మండలంలో మళ్ళీ ఎర్ర జెండా పార్టీ ఊపు ఆడుకుంటుంది. మునుగోడు నియోజకవర్గం గతంలో సిపిఐ పార్టీకి కంచుకోట గా ఉండేది, కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరవాత పార్టీ పలచబడి ఇక్కడ బి ఆర్ ఎస్, కాంగ్రెస్ లు అధికారంలోకి వచ్చినవి కానీ మళ్ళీ మెల్లిగా సిపిఐ పార్టీ మునుగోడు నియోజకవర్గంలో పుంజుకుంటుంది నాంపల్లి మండలం రేవల్లి గ్రామానికి చెందిన పలువురు నేడు పార్టీలో చేరారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆధ్వర్యంలో రేవెల్లి గ్రామ సర్పంచ్ బట్టు శ్రీను, ఉప సర్పంచ్ వంగూరు సాయిలు, వార్డు సభ్యులు రేవెల్లి శ్రీకాంత్, రేవెల్లి సత్తయ్య, శిరమోనీ సత్తయ్య, కొండ్రెడ్డి లింగయ్య, వంగూరు వెంకటయ్య, గంట యాదయ్య, ఎడవెల్లి వెంకటయ్య, మద్ది రమేష్, వడ్లకొండ శ్రీనివాస్, చిరుమర్తి వెంకటయ్య, వీరమల్ల చిన్న మల్లేష్, తుమ్మలపెల్లి జైపాల్ రెడ్డి లతో పాటు మరో 200 కుటుంబాలకు ఎమ్మెల్సీ సిపిఐ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అంజయ్య చారి, మండల పార్టీ కార్యదర్శి సూధన బోయినరమేష్, సహాయ కార్యదర్శి నేతాల రాజు, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు జగన్, ఊరుపక్క వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య. మున్సిపల్ కౌన్సిలర్స్ ఇంజమూరి శ్రీకాంత్, యారవ లక్ష్మి



**నేరేడుచర్ల జూన్ 13( జనంసాక్షి):** మీ పిల్లల భవిష్యత్తుకు భరోసా మాది అంటూ ఇంటింటి ప్రచారం చేసిన పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉపాధ్యాయ బృందం, ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలో ఆచార్య జయ శంకర్ బడిబాట ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నేరేడుచర్ల మున్సిపాలిటీ ఆవాస ప్రాంతాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్లు ఇంజమూరి శ్రీకాంత్, యారవ లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని సదుపాయాలు సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని, సద్వినియోగం చేసుకునేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. సైదులు, రషీద్ ఖాన్, ఎం. నాగమణి, లాల్ సాహెబ్, పి.శ్రీను, స్థానికులు గజ్జల కోటేశ్వరరావు, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఆదేశాలకే దిక్కులేదు ఇక సామాన్యుడి గతేంది?



- మాడుగులపల్లిలో నిలిచిన రూ.14.70 కోట్ల ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ పనులు
- భవనానికి అడ్డంగా విద్యుత్ వైర్లు తొలగించని అధికారులు
- ఈ నెల 10న స్వయంగా ఆదేశించిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ప్రజలు, ప్రజాప్రతినిధుల ఆగ్రహం

**మాడుగులపల్లి, జూన్ 13 (జనంసాక్షి):** ప్రభుత్వ నిబంధనలకు, ప్రజాప్రతినిధుల ఉత్తర్వులకు క్షేత్రస్థాయిలో విలువ లేకుండా పోతోంది సాక్షాత్తూ రాష్ట్ర మంత్రి స్వయంగా రంగంలోకి దిగి ఆదేశాలు జారీ చేసినా, విద్యుత్ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అధికారుల ఉదాసీనత వల్ల మాడుగులపల్లి మండల కేంద్రంలో రూ. 14 కోట్ల 70 లక్షల భారీ అంచనా వ్యయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన సమీకృత మండల స్థాయి కార్యాలయాల సముదాయ భవన (ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్) నిర్మాణ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి

**మంత్రి పర్యటించి ఆదేశించినా చలనం లేని అధికారులు**

మండల కేంద్రంలో ఈ భవనానికి సంబంధించిన మొదటి అంతస్తు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్న తరుణంలో, భవనానికి అత్యంత సమీపంగా ఉన్న విద్యుత్ వైర్లు నిర్మాణానికి పెద్ద అడ్డంకిగా మారాయి ఈ నేపథ్యంలో, ఈ నెల 10వ తేదీ (బుధవారం) నాడు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మండల కేంద్రంలో పర్యటించి, నిర్మాణంలో ఉన్న ఈ సమీకృత భవన పనులను స్వయంగా పరిశీలించారు విద్యుత్ వైర్ల వల్ల పనులు కుంటుపడుతున్న విషయాన్ని గమనించిన మంత్రి, అక్కడికక్కడే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు భవన నిర్మాణానికి అడ్డంగా ఉన్న కరెంటు వైర్లను తక్షణమే తొలగించాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులైన ఎస్సీ , డీఈ , ఏఈ లకు స్వయంగా ఫోన్ ద్వారా, క్షేత్రస్థాయిలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు



**నిలిచిపోయిన పనులు భయాందోళనలో కాంట్రాక్టర్**

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా ఆదేశాలు ఇచ్చి రోజులు గడుస్తున్నా, విద్యుత్ శాఖ అధికారులు మాత్రం కనీసం ఇటువైపు కన్నెత్తి చూడలేదు వైర్లను మార్చకపోవడంతో ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోననే భయంతో కాంట్రాక్టర్ నిర్మాణ పనులను పూర్తిగా నిలిపివేశారు కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్ముతో నిర్మిస్తున్న భవన పనులు, అధికారుల సమన్వయ లోపం బేఖాతరుతనం వల్ల ఆగిపోవడంపై స్థానికంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి

**సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి?**

అటుగా వెళ్తున్న కొంతమంది స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు అధికారుల తీరుపై ఘాటుగా చర్చించుకుంటున్నారు రాష్ట్ర క్యాబినెట్ హోదాలో ఉన్న మంత్రి స్వయంగా వచ్చి సమస్యను చూసి, అధికారులను పిలిచి వైర్లు తీసేయమని చెప్పినా ఇంతవరకు పైసా పని జరగలేదంటే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి? అని వారు ప్రశ్నిస్తున్నారు మంత్రి మాటలకే విద్యుత్ శాఖలో విలువ లేనప్పుడు, రేపు సామాన్య ప్రజలు తమ సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగితే అధికారులు అస్సలు పట్టించుకోరని, ఈ నిర్లక్ష్య వైఖరి మారాలని ప్రజలు బహిరంగంగానే మండిపడుతున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే సదరు విద్యుత్ వైర్లను తొలగించి, భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అనామలిస్ కార్యక్రమాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్



**కల్లూరు జూన్ 13 (జనంసాక్షి):** కల్లూరు మండలంలోని కప్పలబంధం గ్రామంలో బీఎల్ఓలు నిర్వహిస్తున్న అనామలీస్ అన్‌మ్యాప్డ్ ఎలెక్టర్ల క్షేత్రస్థాయి ధృవీకరణ ప్రక్రియను కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు. పరిశీలనలో భాగంగా గృహ సందర్శనల ద్వారా ఓటర్ల వివరాల ధృవీకరణ, లోపాల గుర్తింపు సవరణ చర్యలను సమీక్షించారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో సమగ్రంగా పనిచేయాలని బీఎల్ఓలకు సూచించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అనామలీస్ , అన్‌మ్యాప్డ్ ఎలెక్టర్ల ధృవీకరణను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.

## సమ్మర్ క్యాంప్ లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు ప్రదానం



**కల్లూరు జూన్ 13(జనంసాక్షి)** జిల్లా యువజన, క్రీడల శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో కల్లూరు పట్టణంలోని గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియంలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్-2026 లో భాగంగా బ్యాడ్మింటన్, కబడ్డీ, అథ్లెటిక్స్ వంటి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సర్టిఫికెట్లను స్థానిక 3వ వార్డ్ కౌన్సిలర్ డి. సుధారాణి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, క్రమశిక్షణతో ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేడియం అడ్మినిస్ట్రేటర్ పి. వీర రాఘవయ్య, కోచ్‌లు టి. గౌతమ్, జి.శ్రీను గోపాలరావు, నాగబాబు, సీనియర్ క్రీడాకారులు రాచ మళ్ళ నాగేశ్వరరావు, జి.నాగరాజు, ఉపేందర్, రవి, నరసింహా రావు పాల్గొన్నారు. వారు క్రీడాకారుల ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత కృషి చేసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సమ్మర్ క్యాంప్ ద్వారా గ్రామీణ ప్రాంత యువతలో క్రీడలపై అవగాహన పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని నిర్వాహకులు తెలిపారు.

## భక్తులతో కిటకిటలాడిన భద్రాద్రి రామాలయం రామయ్యకు స్వర్ణ తులసి అర్చన



**భద్రాచలం జూన్ 13 (జనంసాక్షి):** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. వేసవి సెలవులు ముగుస్తుండటంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకునేందుకు తరలివచ్చారు. వేకువ జాము నుంచే పవిత్రగోదావరిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి స్వామి వారి దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భక్తుల రద్దీ గత మూడు రోజులుగా ఎక్కువగానే ఉంటుంది. ఆదివారం మరింత పెరిగే అవకాశం ఉందని దేవస్థానం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అలాగే శనివారం సందర్భంగా స్వామి వారికి స్వర్ణ తులసి అర్చన నిర్వహించారు. ఈ సేవలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన అర్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేదాశీర్వచనం నిర్వహించారు.





## ఎలెక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

భద్రాచలం జూన్ 13 (జనంసాక్షి)

భద్రాచలం ఎలెక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ రెండవ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సర్వ సభ్యసమావేశంలో ఎలెక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు 20 మంది పాల్గొని నూతన కమిటీని ఏకగ్రీవం చేశారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు కుప్పాల నాగరాజు, గౌరవ సలహాదారులు పూనెం ప్రదీప్ ఆధ్వర్యంలో రెండవ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ ఎలెక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా వి6 న్యూస్ పోకల శ్రీనివాస్, కార్యదర్శిగా 99 టీవీ క్రైమ్ బ్యూరో చెట్టి జస్వంత్, కోశాధికారిగా రాజ్ న్యూస్ లంకా రాజేష్, ఉపాధ్యక్షుడు వైన్యూస్ బ్యూరో తమ్మల్ల రాజేష్, సహాయ కార్యదర్శిగా స్వతంత్ర టీవీ పోలిశెట్టి రాజు లను ఎన్నుకొన్నారు. గత ఏడాది మీడియా ప్రెస్ క్లబ్ సభ్యుల సహాయ సహకారాలతో బాధ్యతలు నిర్వహించిన మొదటి కమిటీ వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి, అధికారులకు తెలియచేస్తూ.. ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యలను మీడియా ప్రెస్ క్లబ్ కి తెలియచేయాలని, మీడియా ప్రెస్ క్లబ్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## జాతీయ సెమినార్లో కోయగూడెం వాసికి సన్మానం



**బూర్గంపహాడ్ జూన్ 13 (జనంసాక్షి)** హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్లో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ నిర్వహించిన 'గిరిజన జీవితం, సాంప్రదాయాలు, గతానుభవాలు, అంతర్దృష్టులు, దూరదృష్టి అంశంపై 12, 13 తేదీల్లో రెండు రోజుల సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కు మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్, సమక్క సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీనివాస్, ద్రావిడ యూనివర్సిటీ ప్రొఫెసర్ సుబ్బయ్య చారిలు హాజరయ్యారు. ఈ సెమినార్లో బూర్గంపహాడ్ మండల పరిధిలోని కోయగూడెంకు చెందిన ట్రైబల్ రీసెర్చ్ ఫెలోవ్ పాయం రాజేంద్రప్రసాద్ పాల్గొని 'కోయ గిరిజనుల ప్రాచీన ఆహారపు అలవాట్లు' అంశంపై రాసిన వ్యాసాన్ని సమర్పించారు. ఈ సెమినార్లో ఆ వ్యాసం పలువురు ప్రముఖుల నుంచి అభినందనలు అందుకోగా రాజేంద్రప్రసాద్ ను శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు.